# 'సియాసత్' మేనేజింగ్ ఎడిటర్ జహీర్ అలీఖాన్‌కు జోహార్లు



**హైదరాబాద్** పత్రికా రంగంలో వుంటూ ప్రజల పక్షాన నిలిచిన ప్రజాతంత్రవాదిగా, సెక్యులర్ భావాలు కలిగిన రచయిత (అబిద్ అలీఖాన్‌గారి) వారసుడిగా, మేధావిగా జహీర్ అలీఖాన్ గారు అందరికీ తెలుసు. అటువంటి ప్రజాపక్ష ఆలోచనాపరుడు, కమ్యూనిస్టు అభిమాని కామ్రేడ్ గద్దర్ అంతిమ యాత్రలో పాల్గొంటూ ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. జహీర్ అలీఖాన్‌గారి మరణం పట్ల మా పార్టీ సిపిఐ (ఎం.ఎల్) సంతాపాన్ని తెలుపుతున్నది. ఆత్మీయుడిని కోల్పోయిన ఆయన కుటుంబానికి, సియాసత్ పత్రిక కుటుంబానికి సహానుభూతి వ్యక్తం చేస్తున్నాము.

అమెరికన్ సామ్రాజ్యవాదులు ఇరాక్‌పై దాడి చేస్తున్న సందర్భంలో వెంటనే జహీర్ అలీఖాన్ గారు స్పందిస్తూ హైదరాబాద్‌లో ఏర్పడిన యుద్ధవ్యతిరేక వేదికలో కీలక పాత్ర వహించారు. గుజరాత్ అల్లర్లను సరైన విధంగా అర్థం చేసుకుని కమ్యూనిస్టు పార్టీలతో కలిసి అనేక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఒకటీ రెండూ కాదు, అనేక ఉద్యమ సందర్భాల్లో స్పందిస్తూ, ఉర్దూ పత్రికా రంగంలో కృషిచేస్తూ ఆకస్మికంగా మరణించారు. వారికి నివాళి,వారి కుటుంబానికి సంతాపం తెలియజేస్తున్నాం.

**విశ్వం**
**ప్రధాన కార్యదర్శి**
**CPI (ML)**